మెదక్ ఏప్రిల్ 24

దుక్కి దున్నడం నుంచి పంట విక్రయం వరకు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చుతున్న అన్నదాతలకు ఆదాయం అంతంతమాత్రంగానే వస్తోంది. ఈ యేడాది యాసంగిలో తెగుళ్లు, వడగళ్ల వానలు నష్టం మిగల్చగా వరి కోతలతో రైతులకు ఆర్థిక మోత పడుతోంది. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా వరికోతలు ఊపందుకుంటున్నాయి. యంత్రాల అద్దె ధరలు సైతం కొంత మేర పెరిగాయి. ధాన్యాన్ని కల్లాలకు, కొనుగోలు కేంద్రాలకు, మిల్లులకు, ఇళ్లలోకి తరలించడానికి రవాణా చార్జీలు సైతం తడిసిమోపెడవుతున్నాయి. ఇంధనం ధరల హెచ్చు తగ్గులను సాకుగా చూపుతూ యంత్రాలు, ట్రాక్టర్ల యజమానులు అద్దె ధరలను పెంచేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. అకాల వర్షాలతో ముప్పు ఉన్న ప్రస్తుత తరుణంలో వ్యయానికి వెనుకాడకుండా వరి కోతలను ముమ్మరం చేసే పనిలో రైతులు నిమగ్నమయ్యారు.




శనివారం 25-4-2026 పేజీలు : 8



# వరికోత.. అన్నదాతకు భారం

# సదాశివపేటలో ఘోరం..

## భార్యను హతమార్చి భర్త ఆత్మహత్య



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :

సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో ఓ వ్యక్తి తన భార్యను దారుణంగా హత్య చేసి, ఆపై తానూ ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.సదాశివపేట పట్టణంలోని 7వ వార్డులో ఈ దారుణ ఘటన వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భార్యపై అనుమానంతో భర్త ఆమెతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన అతను, ఇంట్లోని రోకలి బండతో భార్య రాణి (40) తలపై బలంగా బాదాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది.

మిగతా 3లో...



# కాలేశ్వరం కేసులో న్యాయం గెలిచింది

## బీఆర్ఎస్

రాయికోడ్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి ):

కాలేశ్వరం కేసులో న్యాయమే గెలిచిందని, హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టుగా మారిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్ పేర్కొన్నారు. శుక్రవారం రాయికోడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైకోర్టు తీర్పుతో రాజకీయ కక్షసాధింపు చర్యలకు అడ్డుకట్ట పడిందని అన్నారు. ప్రాథమిక న్యాయనిబంధనలు పాటించలేదని హైకోర్టు స్పష్టం చేయడంతో..

మిగతా 3లో...

# ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ తీరని అన్యాయం ఎమ్మెల్సీ అంజిరెడ్డి ధ్వజం



**ఆర్సీపురం, ఏప్రిల్ 24:** ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కార్మికులను నట్టేట ముంచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నైజమని ,ఎమ్మెల్సీ అంజిరెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆర్సీపురంలో కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల నిరసన శిబిరాన్ని ఆయన సందర్శించి, వారికి పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి వల్ల కార్మికులు తీవ్ర మనస్తాపానికి గురై, ఆత్మబలిదానాలకు సైతం వెనుకాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్య చేసుకున్న ప్రతి కార్మిక కుటుంబానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం జరిగే ఈ పోరాటంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# జహీరాబాద్‌లో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీఎస్పీ మద్దతు




**రాయికోడ్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి ):** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు జహీరాబాద్‌లో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో మద్దతు తెలుపుతూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పీపాడ్ పల్లి మోహన్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మికుల హక్కుల కోసంబీఎస్పీఎప్పుడూపోరాటంచేస్తుందని తెలిపారు.నియోజకవర్గ నాయకులు శ్రీశైలం, గోపాల్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు పూర్తి మద్దతు తెలుపుతున్నామని వారి సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికులతో చర్చలు జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమ్మె కొనసాగుతున్న నేపథ్యంలో కార్మికులకు సంఘీభావం ప్రకటిస్తూ నినాదాలు చేశారు.

# ఐదు రోజులు గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ తరగతులు ముగింపు ఎంపీడీవో హరి నందన్ రావు



**కల్హే ర్. 24.ఏప్రిల్. ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండల కేంద్రంలో ఐదు రోజులుగా వార్డు సభ్యులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఎంపీడీవో హరినందన్ రావు హాజరై, శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను వార్డు సభ్యులు తమ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో అమలు చేయాలని తద్వారా ఆదర్శ గ్రామాలను తీర్చిదిద్దాలని సూచించారు. దోహదపడుతుందని కావున ప్రతి ఒక్క వార్డు సభ్యుడు తమ తమ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కావాల్సిన వనరులను ఉపయోగించుకొని అభివృద్ధి చేసుకోగలరని తెలిపారు సాధ్యమైనంత వరకు వార్డు సభ్యులు లందరూ యువకులు యువకులే ఉన్నారని కావున యువకులు సాధించేది ఏది లేదని ప్రతి ఒక్కరు తమ గ్రామాభివృద్ధి సాధించడానికి కృషి చేయాలని అలాగే గ్రామాల్లో ఖాళీ ప్రదేశాలలో కచ్చితంగా చెట్లను నాటించాలని పరిశుభ్రమైన పర్యావరణాన్ని కాపాడే బాధ్యత భావితరాలకు మంచి చేసిన వారదులుగా నిలుస్తామని తెలిపారు. తరగతుల నిర్వహణలో స్థానిక పంచాయతీ సెక్రటరీలు మరియు స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి స్టడీ సమ్మర్ క్యాంప్ ప్రారంభం

## - ఈ నెల 26న ఇబ్రహీమియా మసీద్‌లో ఇస్తెమా




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 24:** నారాయణఖేడ్ పట్టణంలో జమియతే అహెలే హాదీస్ ఆధ్వర్యంలో స్టడీ సమ్మర్ క్యాంప్ నేటి నుండి ప్రారంభంకానుందని సంస్థ బాధ్యులు మొహీత్, మంజర్ తెలిపారు.వారు ఒక ప్రకటనలో పేర్కొంటూ.. పట్టణంలోని బిలాల్, ఇబ్రహీమియా, ఇలాహి, హష్మి, మోహమ్మదియా, జామే మసీద్‌లలో ఈ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం జమియతే అహెలే హాదీస్ అధ్యక్షుడు మొహమ్మద్ నయీమ్ (ఆసీఫ్) ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ స్టడీ సమ్మర్ క్యాంప్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా ఈ నెల 26వ తేదీన ఆదివారం ఇబ్రహీమియా మసీద్‌లో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఇస్తెమా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు..

# పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కార్యక్రమం



**కొండాపూర్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి సర్పంచ్ మహేష్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ చట్టంలోని ముఖ్య అంశాలను గ్రామ ప్రజలకు వివరించారు. స్థానిక పాలనలో గ్రామ సభల ప్రాధాన్యత, ప్రజల భాగస్వామ్యం, అభివృద్ధి కార్యక్రమాల్లో పారదర్శకత వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి షాదుల్లా, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు అందజేసిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 24:** పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లకు నూతన స్మార్ట్‌ఫోన్లు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అందజేశారు. శుక్రవారం నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో “పోషణ పక్షం” కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మరింత మెరుగుపరచడానికి, సేవలను సమర్థవంతంగా అందించడానికి ప్రభుత్వం సాంకేతికతను ప్రవేశపెట్టిందని చెప్పారు.స్మార్ట్‌ఫోన్ల ద్వారా సమాచారం డిజిటల్ విధానంలో నమోదు చేయడం సులభమవుతుందని, సేవలు వేగవంతంగా ప్రజలకు చేరుతాయని తెలిపారు. అంగన్‌వాడీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని, చిన్నారుల ఆరోగ్యం మరియు ఎదుగుదలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని సూచించారు. అలాగే సాంకేతికతను సద్వినియోగం చేసుకుని రికార్డుల నిర్వహణను సులభతరం చేసుకోవాలని టీచర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు బాణాపురం రాజు, రుక్మిణి గోపాల్ రెడ్డి, షారుఖాన్, మహేష్ చౌహన్, సుబుర్, మైతాబ్, వివేకానంద, లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాహెర్ అలీ, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మరియు టీచర్లు పాల్గొన్నారు.

# మూడో రోజు కొనసాగిన ఆర్టీసీ కార్మికుల సమ్మె



**నారాయణఖేడ్, ఏప్రిల్ 24:** కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించబోమని నారాయణఖేడ్ ఆర్టీసీ కార్మిక జేఏసీ చైర్మన్ కె. నెహ్రూ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కార్మికుల సమ్మె శుక్రవారం మూడో రోజుకొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా జీతాలను పెంచాలని, దీర్ఘకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్డ్ ఉద్యోగులకు సరైన భద్రత కల్పించే విధంగా పెన్షన్ మరియు సంక్షేమ పథకాలను బలోపేతం చేయాలని,డ్రైవర్లు, కండక్టర్లపై పెరుగుతున్న పనిభారం తగ్గిస్తూ పని గంటలను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని కార్మిక స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో కార్మికులు, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 24:**
పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని నిజాంపేట్‌లో మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధిలో పంచాయతీ రాజ్ సంస్థల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు చేరువగా ఉండే స్థానిక పాలన ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు బాధ్యతతో పనిచేస్తే గ్రామాల రూపురేఖలు మారుతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగదీశ్వర చారి, ఉప సర్పంచ్ రామచందర్ రావు, కార్యదర్శి మెత్తరి లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి, వార్డు సభ్యుడు మహిపాల్, నాయకులు లింగ గౌడ్, రాజు, కిష్టయ్య, వంశీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పైలెట్ గ్రామం ముప్పిరెడ్డిపల్లి**

**- సర్పంచ్ రాజనర్సింహ**





**మనోహరాబాద్, ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి ):** మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పైలట్ గ్రామం ముప్పిరెడ్డిపల్లి,రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు నిరుపేదలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటాయని ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మండల పరిధిలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో నీరు పేదలు ఏర్పాటు చేసుకున్న ఇందిరమ్మ ఇళ్లలో ప్రారంభం చేశారు.మండల పరిధిలో పైలెట్ గ్రామ పంచాయతీ గా గురించి 41 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం సంతోషంగా ఉందని సర్పంచి కందల రాజనర్సింహ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజనర్సింహ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## బైక్‌ను ఢీకొట్టి పొదల్లోకి దూసుకెళ్లిన కారు

**పెద్ద చింతకుంట వద్ద ప్రమాదం.. ఒకరికి తీవ్ర గాయాలు**





**నర్సాపూర్, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి):** జాతీయ రహదారిపై కారు డ్రైవర్ నిర్లక్ష్యం ఒకరి ప్రాణం మీదకు తెచ్చింది. నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గేటు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా, మరొకరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. మెదక్ నుంచి నర్సాపూర్ వైపు వెళ్తున్న బైక్‌ను, ఎదురు దిశలో వస్తున్న కారు అతివేగంగా వచ్చి బలంగా ఢీకొట్టింది. కారు రాంగ్ రూట్‌లోకి దూసుకురావడమే కాకుండా, బైక్‌ను ఢీకొట్టిన అనంతరం రోడ్డు పక్కనే ఉన్న పొదల్లోకి దూసుకెళ్లి ఆగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను స్థానికులు 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

# కాళేశ్వరం కేసులో న్యాయం గెలిచింది బీఆర్ఎస్



**రాయికోడ్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి ):**
కాళేశ్వరం కేసులో న్యాయమే గెలిచిందని, హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టుగా మారిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్ పేర్కొన్నారు. శుక్రవారం రాయికోడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైకోర్టు తీర్పుతో రాజకీయ కక్షసాధింపు చర్యలకు అడ్డుకట్ట పడిందని అన్నారు. ప్రాథమిక న్యాయనిబంధనలు పాటించలేదని హైకోర్టు స్పష్టం చేయడంతో, సంబంధిత నివేదికకు చట్టబద్ధత లేదని తేలిపోయిందన్నారు. ఈ తీర్పుతో బీఆర్ఎస్ పార్టీకి నైతిక విజయం లభించిందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావును రాజకీయంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్‌ను ఉపయోగించుకుందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిష్టను దెబ్బతీయడానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కుట్రపూరితంగా వ్యవహరించాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయని, రైతులు రెండు పంటలు పండిస్తున్నారని అన్నారు. వరి ఉత్పత్తిలో తెలంగాణ దేశంలో అగ్రస్థానంలో నిలవడానికి ఈ ప్రాజెక్టే కారణమని పేర్కొన్నారు. గ్రామాల్లో వలసలను తగ్గించడంలో కాళేశ్వరం ప్రాజెక్టు కీలక పాత్ర పోషించిందన్నారు. అలాగే ప్రాజెక్టు మరమ్మత్తుల విషయంలో ప్రభుత్వం ఆలస్యంగా స్పందించిందని, రెండు సంవత్సరాలు కాలయాపన చేసిన తర్వాత ఇప్పుడు పనులు ప్రారంభిస్తున్నదని విమర్శించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అబేద్ అలీ, మాజీ వరం వైస్ చైర్మన్ తుకారం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, సర్పంచులు బసవరాజ్, నిరంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, నరేష్, ఏసు, మొగులయ్య, మారుతి, యువనాయకులు అంజి, అశోక్, సంగమేశ్వర్, మల్లేష్, శంకర్, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో ఘోరం భార్యను హతమార్చి భర్త ఆత్మహత్య





**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాప్ రిపోర్టర్ :**
సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో ఓ వ్యక్తి తన భార్యను దారుణంగా హత్య చేసి, ఆపై తానూ ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సదాశివపేట పట్టణంలోని 7వ వార్డులో ఈ దారుణ ఘటన వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భార్యపై అనుమానంతో భర్త ఆమెతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన అతను, ఇంట్లోని రోకలి బండతో భార్య రాణి (40) తలపై బలంగా బాదాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. ?భార్య మరణించిందని నిర్ధారించుకున్న భర్త (43), తర్వాతి కొద్దిసేపటికే తీవ్ర మనోవేదనతో ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో క్లూస్ టీమ్ ఆధారాలు సేకరిస్తోంది. ప్రాథమికంగా అనుమానమే ఈ హత్యకు కారణమని భావిస్తున్నప్పటికీ, దీని వెనుక మరేవైనా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఒక్క నిమిషం ఆవేశం రెండు నిండు ప్రాణాలను బలిగొనడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న సదాశివపేట పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# గుండ్రాతిమడుగు రైతు సేవా కేంద్రం ఎరువుల అమ్మకాల వివరాలను రికార్డులను పరిశీలన

**-రైతులు విచ్చలవిడిగా ఎరువులు వాడటం వల్ల భూమి సారం దెబ్బతింటుంది**

**-జిల్లా వ్యవసాయ అధికారిణి బి.సరిత**



**కురవి,ఏప్రిల్ 24:(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిణి బి.సరిత కురవి మండలంలో ఈస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆంధ్ర బ్యాంక్ ఫార్మర్స్ సర్వీస్ కోపరేటివ్ సొసైటీ రికార్డులను పరిశీలన చేశారు. తదుపరి ఆమె మొక్కజొన్న కొనుగోలు కేంద్రం గుండ్రాతిమడుగు రైతు సేవా కేంద్రం నందు ఎరువుల అమ్మకాల వివరాలను రికార్డులను పరిశీలన చేశారు. అలాగే మొక్కజొన్న కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతూ... రైతులు విచ్చలవిడిగా ఎరువులు వాడటం వల్ల భూమి సారం దెబ్బతింటుందని అందువల్ల అవసరం ఉన్నంతవరకే రసాయనిక ఎరువులు వాడాలని రైతులకు సూచించారు.రైతులంతా రెండవ లేదా మూడవ రోజులలో యూరియాకు ప్రత్యమ్నాయంగా నానో యూరియాను వాడుకున్నట్లయితే భూసారం దెబ్బ తినకుండా దిగుబడి పొందవచ్చు అని కోరారు.వరి,మొక్కజొన్న పంటలు కోసిన అనంతరం రైతులు వాటిని తగలబెడుతున్నారని ఆ రకంగా వరి మొక్కజొన్న కోయల్ని కాల్చినట్లయితే వాతావరణ కాలుష్యం దెబ్బ తినడంతో పాటు భూమిలో ఉండే అనేక రకాల సూక్ష్మజీవులు చనిపోతాయని తెలియజేస్తూ ఆ పంట అవశేషాలని రోటవేటర్ తో కలదున్ని దానిపై సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లినట్లయితే అదంతా కుళ్ళి భూమికి సారవంతమైన ఎరువుగా ఉపయోగపడుతుందని రైతులంతా పాటించాలని కోరారు.ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు, సొసైటీ సీఈవో జితేందర్, వెంకన్న,పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ (సంగారెడ్డి జిల్లా, తెలంగాణ) నియోజకవర్గ ఎమ్మెల్యే

# డా. పట్లోళ్ల సంజీవ రెడ్డి ప్రజల అభివృద్ధికి అంకితమై పనిచేస్తున్నారు

**కీర్తిశేషులు అప్పారావు షట్కర్.. పి కృష్ణారెడ్డి. లను ఆదర్శంగా తీసుకొని. వారు చూపిన మార్గం లో నియోజకవర్గాన్ని**

**అభివృద్ధి బాటలో నడిపిస్తున్న రు.నియోజకవర్గ ప్రజల్లో తాను ఒకటై అందరితో కలిసి అభివృద్ధికై ముందుండి నడుస్తున్న నడిపిస్తున్న కాంగ్రెస్ అధినేత ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి**



**కల్హేర్. 24.ఏప్రిల్. ప్రజా జ్యోతి**

అభివృద్ధి పనులు: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో శిథిలమైన రోడ్లను మరమ్మతు చేసి, కొత్త సీసీ రోడ్లు, హైలెవల్ బ్రిడ్జీలు (రూ.51 కోట్లతో 26), బీటీ రోడ్లు (రూ.110 కోట్లు) నిర్మించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు (రూ.30 కోట్లు), మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించారు.

ఇందిరమ్మ ఇళ్లు: అర్హ పేదలకు ఇళ్లు మంజూరు చేసి, ఖేడ్, చాప్టా(కె), ర్యాకల్, లక్ష్మణ్‌నాయక్‌తండా, నాగల్‌గిద్ద వంటి చోట్ల నూతన ఇళ్లకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేశారు. మున్సిపాలిటీలో 1,100 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు (రూ.50 కోట్లు).

రోడ్లు ం రవాణా: 210 తండాలకు రూ.82 కోట్లతో రాచమార్గాలు, డబుల్ లేన్ రోడ్లు (రాయిపల్లి, నిజాంపేట్-మునిగేపల్లి మార్డి క్రాస్), సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లు నిర్మించి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించారు. ?

ఈ పనులు ప్రజల సంక్షేమానికి దోహదపడుతున్నాయి. ?తెలంగాణ ఏర్పడకముందు (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో) నారాయణఖేడ్ నియోజకవర్గం దశాబ్దాల పాటు పూర్తి నిర్లక్ష్యానికి గురై, వెనుకబాటుగా ఉండేది. ?

ముఖ్య సమస్యలు: రోడ్లు, వైద్యం, విద్యా సదుపాయాలు లోపభూయిష్టం; రైతులు వర్షాధార వ్యవసాయంపై ఆధారపడి, సాగునీరు లోపం; పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధి లేకపోవడం వల్ల వలసలు ఎక్కువ. గ్రామీణ ప్రాంతాల్లో మార్కెట్ యార్డులు, గోదాములు లేకుండా పంటల అమ్మకాలకు ఇబ్బందులు. ?

తెలంగాణ ఏర్పడిన తర్వాత (2014-2023, బర్స్ పాలనలో): ముందు కంటే గణనీయ మార్పు వచ్చింది. రూ.95 కోట్లతో బీట్ రోడ్లు, హైలెవల్ బ్రిడ్జీలు; మిషన్ భగీరథ తాగునీరు; దవాఖానలు అప్‌గ్రేడ్ (30 నుంచి 100 పడకలు); గురుకుల పాఠశాలలు, మార్కెట్ యార్డులు, చెరువులు (రూ.98 కోట్లు), కాల్వలు నిర్మాణం. కానీ పూర్తి అభివృద్ధి జరగలేదని విమర్శలు ఉన్నాయి. ?

ఇప్పుడు ఏమ్మెల్యే డా. సంజీవ రెడ్డి గారు మరిన్ని పనులు చేపట్టి ముందుకు సాగుతున్నారు. ?నారాయణఖేడ్ నియోజకవర్గం అభివృద్ధి తర్వాత (2023-2026, ప్రస్తుత ఏమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవ రెడ్డి పాలనలో) మొత్తంగా గణనీయ పురోగతి సాధించింది.

ప్రస్తుత స్థితి (ఏప్రిల్ 2026):

రోడ్లు ం రవాణా: 210 గ్రామాల్లో రూ.82 కోట్లతో సీసీ , బీట్ రోడ్లు, డబుల్ లేన్ రోచ్చలు (రాయిపల్లి, నిజాంపేట్), 26 హైలెవల్ బ్రిడ్జీలు పూర్తి. మెరుగైన కనెక్టివిటీతో వలసలు తగ్గాయి. ?

ఇందిరమ్మ ఇళ్లు: 1,100ం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు (రూ.50 కోట్లు) ప్రారంభమై, అర్హ పేదలకు కీలు ఇచ్చారు. ఇంకా కొనసాగుతున్నాయి. ?

మౌలిక సదుపాయాలు: మిషన్ భగీరథతో 100% తాగునీరు, స్ట్రీట్ లైట్లు, డ్రైనేజ్ (రూ.30 కోట్లు). మున్సిపాలిటీలో 'న్యూ లుక్'. ?

విద్య/ఆరోగ్యం: గురుకులాలు, దవాఖానలు అప్‌గ్రేడ్, చలివేంద్రాలు. రైతులకు మార్కెట్ యార్డులు మెరుగయ్యాయి. ?

విమర్శలు: కొన్ని ప్రాంతాల్లో పూర్తి అభివృద్ధి జరగకపోవడం, నిధుల కేటాయింపు కోరికలు ఇంకా ఉన్నాయి. అయితే మొత్తంగా 'ప్రగతి పథంలో' ఉంది. ?నారాయణఖేడ్ నియోజకవర్గంలో ముఖ్య అభివృద్ధి ప్రాజెక్టులు (ప్రధానంగా బర్స్ పాలన 2014-2023 ం కాంగ్రెస్ పాలన 2023-2026):

1. నీటిపారుదల ం తాగునీరు:

బసవేశ్వర ఎత్తిపోతలు: రూ.1,774 కోట్లతో 1.31 లక్షల ఎకరాలకు సాగునీరు (166 గ్రామాలు).

కాళేశ్వరం ప్రాజెక్టు (ప్యాకేజ్-19): రూ.800 కోట్లు, 30 వేల ఎకరాలకు నీరు. ?

మిషన్ భగీరథ: రూ.289 కోట్లతో ఇంటింటికీ తాగునీరు (100% కవరేజ్). ?

మిషన్ కాకతీయ: రూ.98 కోట్లతో 289 చెరువులు అభివృద్ధి.

నల్లవాగు ప్రాజెక్టు: రూ.25 కోట్ల ఆధునీకరణ.

2. రోడ్లు ం రవాణా:

దీ ం జజ రోడ్లు: రూ.110 కోట్ల (తండాలకు), రూ.456 కోట్ల పంచాయతీ రోడ్లు/డ్రైనేజ్. ?

26 హైలెవల్ బ్రిడ్జీలు: రూ.51 కోట్లు.

డబుల్ లేన్ రోడ్లు: రాయిపల్లి, నిజాంపేట్ మార్గాలు (210 గ్రామాలకు రూ.82 కోట్లు).

**3. ఇళ్లు ం మౌలిక సదుపాయాలు:**

ఇందిరమ్మ ఇళ్లు: రూ.50 కోట్లతో 1,100 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు (మున్సిపాలిటీ).

పంచాయతీ భవనాలు: రూ.10 కోట్లతో 84 భవనాలు.

మున్సిపాలిటీ అభివృద్ధి: రూ.25-50 కోట్లు (సీసీ రోడ్లు, కాల్వలు).

4. విద్య/ఆరోగ్యం/విద్యుత్:

గురుకుల పాఠశాలలు: రూ.22 కోట్లతో 4 ఎస్. టీ.గురుకులాలు; మనఊరు-మనబడి (రూ.34 కోట్లు). ?

దవాఖానలు: ఏరియా హాస్పిటల్ 100 పడకలకు అప్‌గ్రేడ్. ?

సబ్‌స్టేషన్లు: 17 కొత్తవి (రూ.24 కోట్లు). ?

5. వ్యవసాయ సదుపాయాలు: మార్కెట్ యార్డు (రూ.13 కోట్లు), గోదాములు (కంగ్టి, కల్హేర్). ?

ఈ ప్రాజెక్టులతో నారాయఖేడ్ 'న్యూ లుక్' సంతరించుకుంది, రైతులు/పేదల సంక్షేమం మెరుగైంది. ?నారాయణఖేడ్ ప్రజలు అభివృద్ధి పై అభిప్రాయాలు (కాంగ్రెస్ పాలన 2023-2026 (ప్రస్తుతం): ?

సానుకూల అభిప్రాయాలు (ఎక్కువగా కాంగ్రెస్ మద్దతుదారులు/ప్రజలు):

రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లు, తాగునీరు, స్ట్రీట్ లైట్లు, డ్రైనేజ్ వంటి అభివృద్ధి-సంక్షేమ పనులపై ప్రజల్లో సానుకూలత వ్యక్తమవుతోంది. మ్మెల్యే సంజీవ రెడ్డి, ఎంపీ సురేశ్ షెట్కార్ లాంటి నాయకులు ప్రజల మద్దతు పొందుతున్నారు. ?

మున్సిపాలిటీలో 'న్యూ లుక్', రోడ్ల మహార్దశ, ఇళ్ల ప్రారంభోత్సవాలు ప్రజలను సంతోషం చేస్తున్నాయి. ?

విమర్శలు/అసంతృప్తి (ప్రతిపక్షం/బర్స్ మద్దతు):

గత దీ=వా పాలనలో (2014-2023) చేసిన పనులు (బసవేశ్వర లిఫ్ట్, మిషన్ భగీరథ, రోడ్లు) తమవని చెప్పుకుంటున్నారని విమర్శలు. కొత్త ప్రభుత్వం పూర్తి మార్పు చేయలేదని కొందరు అభిప్రాయం. ?



మున్సిపాలిటీ ఏర్పడకపోతే అభివృద్ధి లేదని పాత విమర్శలు ఉన్నాయి. ?

మొత్తం ప్రజల గొంతు: అభివృద్ధి పురోగమిస్తోందని సానుకూల అభిప్రాయాలే ఎక్కువ (రోడ్లు, ఇళ్లు, మౌలిక సదుపాయాలు). కానీ పూర్తి సంతృప్తి లేకపోవడం, మరిన్ని నిధుల అవసరం గుర్తించారు. ప్రజా సమీక్షలు (ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక)లో మెరుగైన పాలనపై మద్దతు. ?నారాయణఖేడ్ ప్రజలు ప్రధానంగా ఈ అభివృద్ధి ప్రాజెక్టులను మెచ్చుకుంటున్నారు: ?

1. రోడ్లు ం రవాణా (అత్యధిక ప్రశంస):

అన్ని మండలాల్లో కొత్త సీసీ /బీట్ రోడ్లు, 26 హైలెవల్ బ్రిడ్జీలు (రూ.51 కోట్లు), డబుల్ లేన్ రోడ్లు (రాయిపల్లి, నిజాంపేట్ మార్గాలు). శిథిల రోడ్ల మహార్దశతో ప్రయాణాలు సులభం, వలసలు తగ్గాయి. ప్రజల్లో హర్షం. ?

2. ఇందిరమ్మ ఇళ్లు:

1,100ం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవాలు (రూ.50 కోట్లు). ఖేడ్, చాప్టా(కె), ర్యాకల్, లక్ష్మణ్‌నాయక్‌తండా ప్రాంతాల్లో పేదలకు కీలు హామీ. ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ?

3. తాగునీరు ం మౌలిక సదుపాయాలు:

మిషన్ భగీరథతో ఇంటింటికీ నీరు (100% కవరేజ్), స్ట్రీట్ లైట్లు, డ్రైనేజ్ (రూ.30 కోట్లు). మున్సిపాలిటీ 'న్యూ లుక్' ప్రజల్ని ఆకట్టుకుంది. ?

4. నీటిపారుదల ప్రాజెక్టులు (దీ=వా పాలన నుంచి కొనసాగుతున్నవి):

బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ (1.31 లక్షల ఎకరాలు), కాళేశ్వరం ప్యాకేజ్-19. రైతులు ప్రశంసిస్తున్నారు. ?

ప్రజల అభిప్రాయం: అభివృద్ధి, సంక్షేమ పనులపై సానుకూలంగా ఉన్నారు. ఎమ్మెల్యే సంజీవ రెడ్డి పాలనను మెచ్చుకుంటూ, మరిన్ని నిధుల కోరుతున్నారు. ?నారాయణఖేడ్ నియోజకవర్గం ఇతర సమీప నియోజకవర్గాలతో (సంగారెడ్డి, సిద్దిపేట, పటాన్‌చెరు, దోబాక వంటివి) పోల్చినప్పుడు అభివృద్ధిలో మెరుగైన స్థితిలో ఉంది, 'ఆదర్శ నియోజకవర్గం'గా పేరు పొందింది. ?

తులనాత్మక ప్రధాన అంశాలు (2014-2026):

వెనుకబాటు నుంచి పురోగతి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ( ముందు) దశాబ్దాల నిర్లక్ష్యం జం. తెలంగాణలో (బర్స్ 2014-23 ం కాంగ్రెస్ 2023-26) రూ.2,000ం కోట్లు అభివృద్ధి నిధులు. సమీప ప్రాంతాల్లో ఇంత వేగవంతమైన మార్పు తక్కువ. ?

నీటిపారుదల: బసవేశ్వర లిఫ్ట్ (1.31 లక్షల ఎకరాలు), కాళేశ్వరం ప్యాక్-19 – సమీప దోబ్బాక /జహీరాబాద్‌లో ఇలాంటి పెద్ద ప్రాజెక్టులు తక్కువ.

రోడ్లు: బీట్ /సీసీ రోడ్లు (రూ.456 కోట్లు), 26 హైలెవల్ బ్రిజ్‌లు – సిద్దిపేట/పటాన్‌చెరు వంటివాటితో సమానం కానీ గ్రామీణ కవరేజ్ ఎక్కువ.

తాగునీరు: మిషన్ భగీరథ 100% కవరేజ్ (రూ.289 కోట్లు) – సంగారెడ్డి జిల్లా ఇతర నియోజకవర్గాల్లో కొంత ఆలస్యం. ?

ఇళ్లు/సంక్షేమం: 1,100 ఇందిరమ్మ ఇళ్లు (రూ.50 కోట్లు) – సమానంగా ఉంది కానీ మున్సిపాలిటీ అభివృద్ధి (రూ.25 కోట్లు) మెరుగు.

బలాలు: 'న్యూ లుక్'తో ఆదర్శంగా నిలిచింది; రైతులు, పేదలకు ప్రయోజనం ఎక్కువ. బలహీనతలు: ఇంకా పూర్తి అభివృద్ధి కావాలి, సమీప పటాన్‌చెరు లాంటి పారిశ్రామిక ప్రాంతాలతో పోలిస్తే ఆర్థిక వృద్ధి తక్కువ. ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మరిన్ని నిధుల కోరుతున్నారు. మొత్తంగా, సంగారెడ్డి జిల్లాలో టాప్-3లో ఉంది. మరిన్ని నిధులు సమకూర్చుకొని నారాయణాఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ పీ సంజీవరెడ్డి కృషి చేయగలరని ప్రజలు కోరుచున్నారు..

